www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 30 అక్టోబర్ 2023
5
వైఎస్ఆర్

1 నుంచి యోగా బ్యాచ్ ప్రారంభం

కడప అర్బన్ : స్థానిక పటేల్ రోడ్డులో ఉన్న మిత్ర యోగా సెంటర్ లో 30 రోజుల పాటు నిర్వహించబడే యోగా శిక్షణ కొత్త బ్యాచ్‌ను నవంబరు 1 నుంచి ప్రారంభిస్తున్నట్లు యోగా నిపుణులు డాక్టర్ రంగనాథరెడ్డి, డాక్టర్ కల్పన ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఈ శిక్షణలో రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి, అధిక బిపి, డయాబెటిస్, ఒబేసిటీ వంటి దీర్ఘకాలిక సమస్యల నివారణకు, ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచుకోవడానికి అవసరమైన యోగాసనాలు, ప్రాణాయామం, సూర్యనమస్కారాలు, షట్ క్రియలు, ధ్యానం వంటి యోగా ప్రక్రియలను శాస్త్రీయంగా సాధన చేయిస్తామని తెలిపారు. ఈ శిక్షణ ఉదయం 6.00 గంటల నుంచి 7.15 గంటల వరకు మొదటి బ్యాచ్, ఉదయం 8.30 గంటల నుంచి 10 గంటల వరకు మహిళలకు రెండో బ్యాచ్ ఉంటుందని పేర్కొన్నారు. వివరాలకు 9848861206, 7013238986లలో సంప్రదించాలి తెలిపారు.

కరువు మండలాలకు కసరత్తు

జిల్లాలో కరువు మండలాల ఎంపిక కసరత్తు ఊపందుకుంది. 2023-24 ఖరీఫ్ సీజన్ వర్షపాతం లేమి కారణంగా ఎదురైన తీవ్ర దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం కరువు మండలాల ఎంపిక ప్రమాణాల ఆధారంగా ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో రాజకీయ పరి స్థితులు వేడెక్కిన నేపథ్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జిల్లాలో కరువు మండలాలను ప్రకటిస్తే ఎంతటి దుమారం రేగుతుందోననే అందోళనతో కరువు మండలాలను ప్రకటించే అవకాశం లేదనే వాదన వినిపిస్తోంది.

జిల్లాలో 17 మండలాలు ఎంపిక?
రాజకీయమే రైతుల పాలిట శాపం
ప్రభుత్వ ఆమోదంపై అనుమానాలు

ప్రజాశక్తి - కడపప్రతినిధి

ఖరీఫ్ సీజన్ తీవ్ర దుర్భిక్ష పరిస్థితులను ఎర్కొంటోంది. జిల్లాలో 36 మండలాలున్నాయి. 2023-24 ఖరీఫ్ సీజన్‌లో 2,11,553 ఎకరాల్లో పంటలు సాగు చేయాలనే జిల్లా వ్యవసాయశాఖ లక్ష్యానికి గండి పడింది. 1,48,889 ఎకరాల్లోనే విత్తనం పడింది. ఈలెక్కన 60 నుంచి 70 వేల ఎకరాలు బీళ్లుగా మారిన దృశ్యం దర్శనమిస్తోంది. ఇదిలాఉండగా వర్షాభావ పరిస్థితుల నెలకొన్న నేపథ్యంలో 381 మి.మీ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 358 మి.మీ నమోదైన నేపథ్యంలో వర్షభావ పరిస్థితుల్లో సాగు విస్తీర్ణంలో కోత, తాగునీటి ఎద్దడి, పడిపోతున్న భూగర్భజలాలు, పశుగ్రాసం, ఉపా ధికి హామీ కొరవడడం, వలసలు తదితర ఆరు రకాల పారా మీటర్లను పరిగణలోకి తీసుకుని ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ప్రధానంగా జిల్లాల్లోని 36 మండలాల్లో డ్రైస్పెల్స్ బారిన పడిన 17 మండలాలను ప్రధానంగా పరిశీలించినట్లు తెలుస్తోంది. ఇందులో బి.మఠం, కాశినాయన, పోరుమామిళ్ల, బద్వేల్, గోపవరం, చాపాడు, ప్రొద్దుటూరు, పులివెందుల, యర్రగుంట్ల, అట్లూరు, ఒంటిమిట్ట, పెండ్లిమర్రి, చక్రాయపేట సహా మరో నాలుగు మండలాలను ఎంపిక చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

జిల్లాలో కరువు మండలాలను ఎంపిక చేసినప్పటికీ ఆమోదం లభించడం అను మానమేననే వాదన వినిపిస్తోంది. రాష్ట్రంలో నెల కొన్న రాజకీయ పరిస్థితులు జిల్లా రైతాంగానికి శాపంగా మారే అవ కాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సొంత జిల్లాలోనే కరువు తాండవం చేస్తున్నట్లు ప్రకటిస్తే రాజకీయంగా విమర్శలు ఎదుర్కోవడంతోపాటు నష్టపోయే అవకాశాలను బేరీజు వేసుకుని కరువు మండలాలను ప్రకటించే అవకాశాలు లేవనే వాదన వినిపిస్తోంది.

నాడు టమోటా నేడు ఉల్లి వంతు

15 రోజుల్లో కిలో ఉల్లిగడ్డలు రూ.20 నుంచి రూ.80

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

మొన్నటి వరకు టమాటా ధర ఆకాశాన్నంటడంతో దేశవ్యాప్తంగా సామాన్య జనం ఇబ్బందులు పడిన విషయం మరువ కముందే.. కిలో టమోటా ధర అప్పట్లో రూ.200పైగా పలకడంతో ప్రజలు కొనాలంటేనే అల్లాడిపోయారు. నేడు ఉల్లిగడ్డలు సామాన్యులకు అందడంలేదు. దాదాపు నెల రోజుల క్రితం వరకు రూ.100కు ఆరు కిలోలు ఉల్లిగడ్డలు మార్కెట్‌లో లభించేవి. ప్రస్తుతం రూ.100కు కిలోన్నర ఉల్లి పాయలు మాత్రమే లభిస్తున్న పరిస్థితి. ఈ పరిస్థితుల్లో పేదలు ఉల్లిగడ్డలు కొనలేకున్నారు. సాధారణంగా అక్టోబరు, నవంబర్‌లో ఖరీఫ్ సీజన్‌లో పండే ఉల్లి ఈ ఏడాది సెప్టెంబర్ మధ్యలో రావడం ప్రారంభమైంది. మహారాష్ట్రలో పంట విస్తీర్ణం 36 శాతం మేరకు తగ్గింది. కేవలం 58,000 హెక్టార్లకు పడిపోయింది. ఈ కారణంగా ధరలు పెరుగు తున్నాయని వ్యాపారులు అంటున్నారు. గత రెండేళ్లుగా రైతులు నష్టపోవడంతో దక్షిణాది రాష్ట్రాలైన కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లో ఖరీఫ్ పంట సీజన్‌లో ఉల్లిని విత్తడం తక్కువైందని, మరోవైపు ఈ రాష్ట్రాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం ఉల్లి ఉత్పత్తిని మరింత తగ్గించింది. 15 రోజుల క్రితం వరకూ కేవలం రూ.20 కిలో ఉల్లి ధర ఇప్పుడు రూ.80కి చేరింది. నాణ్యతలేని ఉల్లి కిలో రూ.50కి విక్రయిస్తున్నారు. కొత్త పంట డిసెంబర్‌కు వస్తుంది. అంతవరకు ఉల్లి ధరలు పెరుగుతాయని మార్కెట్ వర్గాలవారు అంచనా వేస్తున్నారు. ఈ ప్రకారం చూస్తే కిలో ఉల్లి ధర రూ.120 నుంచి రూ.150కి చేరినా ఆశ్చర్యపో నక్కర్లేదని అంటున్నారు.

అప్పులు చేయాల్సి వస్తుంది

ఈ ఏడాది వర్షాలు రాకపోవడంతో కూలి పనుల్లేక జీవనం సాగించడానికి అప్పులు చేయాల్సి వస్తోంది. నిత్యావసర ధరలు విపరీతంగా పెరగడంతో జీవనం భారంగా మారింది.

- భవాని, వ్యవసాయ కూలీ, పులివెందుల

రాయితీతో ఉల్లిగడ్డలు సరఫరా చేయాలి

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్‌లో రాయితీతో ఉల్లిగడ్డలను ప్రజలకు అందించాలి. లేకపోతే సామాన్యులకు కష్టంగా ఉంటుంది.

- లక్ష్మీదేవి, గృహిణి, పులివెందుల

ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపాలి

- టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి

మసీదు స్థలాన్ని పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని యాకూబ్ సాహెబ్ మసీదు వద్ద నెలకొని ఉన్న సమస్యకు ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపాలని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని యాకూబ్ సాహెబ్ మసీదు వద్ద జరుగుతున్న పనులను శ్రీనివాస రెడ్డి, కడప టిడిపి ఇన్‌ఛార్జి మాధవి రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం అంటే విభిన్న మతాలకు, విభిన్న కులాలకు, విభిన్న వర్గాలకు, అన్ని మతాల ఆచారాలకు, పద్ధతులకు ఒక నిలయమని తెలిపారు. ప్రభుత్వం రాజ్యాంగాన్ని పూర్తిగా తుంగలో తొక్కేసి, జగన్మోహన్ రెడ్డి సొంత రాజ్యాంగాన్ని రచిస్తున్నాడని విమర్శించారు. ఒక చిన్న సమస్యకు పరిష్కారం చూపించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. సిఎం సొంత జిల్లా, డిప్యూటీ సీఎం అంజాద్ బాషా ఇలాకాలో ఒక మసీదు సమస్య వేస్తే సామరస్యంగా పరిష్కారం ఎందుకు చూపించలేక పోతున్నారని ప్రశ్నించారు. గతంలో రాయచోటిలో మసీదు కమిటీకి, హైస్కూల్ కు ఒక వివాదం వచ్చినప్పుడు తాము సమరస్యమైన పరిష్కారం కనుకొని నాలుగు ఎకరాలు భూమిని వక్ఫ్ బోర్డుకు జిఒ జారీ చేసి ఇస్తే, ఈ వైసిపి ప్రభుత్వం జీవో ను తుంగలో తొక్కిందని మండిపడ్డారు. కడప నడిబొడ్డున 200 సంవత్సరాల మసీదు సమస్య వస్తే ఎందుకు సామరస్యంగా పరిష్కరించలేకపోతున్నారని ప్రశ్నించారు. అధికారం ఉందని చెప్పి ఏకపక్షంగా పోలీసులను, అధికారులను పెట్టి దౌర్జన్యంగా తొలగించే ప్రయత్నం చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. అభివృద్ధికి ఎవరు అడ్డం రాకూడదు, అభివృద్ధి జరుగుతూనే, ప్రజల మనోభావాలను గౌరవిస్తూ దానికి ఒక అమోదకరమైన పరిష్కారం కనుకోవాలని డిమాండ్ చేశారు. నగరంలో రకరకాల ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని, దీనికి ప్రభుత్వం, అంజాద్ బాషా పూర్తి బాధ్యత వహించాలన్నారు.

ఏకపక్ష చర్యలే ఉద్రిక్తతలకు కారణం : కాంగ్రెస్

ప్రజాశక్తి - కడప

కడప జిల్లా కేంద్రమైన కడప నగరంలోని స్థానిక యాకూబ్ సాహెబ్ మసీదు కాంప్లెక్స్, శ్మశాన వాటికలో 12 అడుగుల మేర స్థలాన్ని తొలగించడానికి జిల్లా యంత్రాంగం, కడప కార్పొరేషన్ అధికారులు తీసుకున్న ఏకపక్షమైన చర్యలు ఉద్రిక్తతలకు కారణమయ్యాయని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ డిపార్ట్మెంట్ ఉపాధ్యక్షుడు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ విమర్శించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చర్చల పేరుతో అఖిలపక్ష కమిటీ నేతలు, యాకూబ్ సాహెబ్ మసీదు కమిటీ ప్రతినిధులకు హామీ ఇచ్చి, మరోవైపు ఏకపక్షంగా కార్పొరేషన్ అధికారులు రోడ్డు విస్తరణ, అభివృద్ధి పేరుతో మసీదు శ్మశాన వాటికను తొలగించడానికి చర్యలు చేపట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ముస్లిం మనోభావాలు, ఇస్లాం మత సంప్రదాయాలు వంటి సున్నిత వ్యవహారాలను పరిష్క రించడంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే స్థాయికి తీసుకురావడం దారుణమని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ హైకోర్టులో కేసులు నడుస్తున్నందున అధికారులు పూర్తిస్థాయిలో బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి అంజద్ భాష ప్రతినిధి వహిస్తున్న జిల్లా కేంద్రం కడపలో ముస్లిం మైనార్టీలకు తీరని అన్యాయం జరగడం దారుణమన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న తులసిరెడ్డి

వైసిపి బస్సు యాత్ర తుస్సుమంది : పిసిసి

ప్రజాశక్తి - కడప

వైసిపి చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర తుస్సుమందని పిసిసి మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్. తులసి రెడ్డి ఎద్దేవా చేశారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి చేపట్టిన బస్సు యాత్రకు ప్రజల నుంచి స్పందన లేదన్నారు. వైసిపి సామాజిక సాధికార బస్సు యాత్ర నిర్వహించడం హాస్యాస్పదం అన్నారు. 100 ఎలుకలను తిన్న పిల్లి కాశి యాత్ర చేసినట్లు ఉందని ఎద్దేవా చేశారు. అమరావతికి చెందిన ఎస్‌సి రైతుల చేతులకు బేడీలు వేసి ఎస్సీ, ఎస్టీ యాక్ట్ కింద వైసిపి ప్రభుత్వం కేసులు పెట్టిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జగన్ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్లు నిధులు లేక నిర్వీర్యమయ్యాయన్నారు. ఉత్సవ విగ్రహాలుగా, ఆరవ వేలుగా తయారయ్యాయి అన్నారు. కరెంటు, ఆర్టీసీ ఛార్జీలు పెట్రోల్, డీజిల్ ధరలు, నిత్యావసర సరుకుల ధరలు పెంచడం ద్వారా జగన్ ప్రభుత్వం బలహీన వర్గాల మీద మోయలేని ఆర్థిక భారం మోపిందన్నారు. సామాజిక సాధికారత గురించి మాట్లాడే నైతిక హక్కు ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందన్నారు. బిజెపి, టిడిపి, వైసిపి, జనసేన పార్టీలు ఆవిర్భవించక ముందే ఎస్సీ, ఎస్టీలకు రాజకీయాలలో, విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి చెందుతుంది అన్నారు. బిసిలకు విద్య, ఉద్యోగాల్లో 25 శాతం, స్థానిక సంస్థలలో 34 శాతం, మైనార్టీలకు విద్యా, ఉద్యోగాలలో, స్థానిక సంస్థలలో 4 శాతం రిజర్వేషన్లు కల్పించింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య, పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. **కాంగ్రెస్‌లోకి పలువురు చేరిక** డాక్టర్ ఎన్. తులసి రెడ్డి సమక్షంలో ఆదివారం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కడప లోహియా నగర్ కు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నాగరాణి, సురేష్ బాబు, సుమంత్, విజయమ్మ, రమణమ్మ, రమాదేవి, ఓబులమ్మ, గుర్రప్ప, గుర్రమ్మ, కుమార్, లక్ష్మీ, వెంకటసుబ్బమ్మ, రూతమ్మ, ప్రసాద్, అంజలి లకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.

ఆర్‌టిసి డ్రైవర్‌పై దాడి గర్హనీయం

ప్రజాశక్తి - కడప అర్బన్

మాట్లాడుతున్న జింకశీను

కావలి డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ రామ్ సింగ్‌పై వైసిపి నాయకుడు, కార్య కర్తలు కలసి దాడి చేయడం గర్హ నీయమని, దోషులను కఠినంగా శిక్షించాలని తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జింక శీను డిమాండ్ చేశారు. ఆదివారం టిడిపి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి నాయకుడి వాహనానికి బస్సు దారి ఇవ్వలేదన్న నేపంతో బస్సు ఆపి డ్రైవర్ను చితకబాధలం, కాళ్లతో తనడం, దుర్భాషలవడం దుర్మార్గమని విమర్శించారు. నాలుగున్నర సంవత్సరాల నుంచి దళితులు, డాక్టర్లు, ఆర్టీసీ కార్మికులపై దాడులు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రజా రవాణా సౌకర్యం కోసం పనిచేసే వారిపై ఈ విధంగా దాడులు చేయడం ద్వారా ప్రజా రవాణాను అడ్డుకునే ప్రయత్నం వైసిపి నాయకులు చేస్తున్నారని తెలిపారు. దాడి చేసిన వారిని కాపాడుతూ, బినామీ పేర్లతో అమాయకులను కేసులో ఇరికించేందుకు ప్రయత్నించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కోడి కత్తి కేసులాగే దీనిని కూడా నీరు కార్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఆర్‌టిసి యాజమాన్యం దాడులపై స్పందించకపోగా చోద్యం చూడడం బాధాకరమన్నారు. అసలు దోషుల అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టిఎన్‌టియుసి జిల్లా కార్యదర్శి బి. రవి శంకర్, గడ్డం శ్రీనివాసులు పాల్గొన్నారు.

యాదవులకు టిడిపిలో సముచిత స్థానం

ప్రజాశక్తి కడప అర్బన్

యాదవులకు టిడిపిలో సముచిత స్థానం ఉంటుందని ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, కడప ఇన్‌ఛార్జి మాధవి స్పష్టం చేశారు. ఆదివారం నగరంలోని ఓ ప్రయివేట్ ఫంక్షన్ హాల్‌లో కడప యాదవుల ఆత్మీయ సమ్మేళనం టిడిపి యాదవ సాధికార సమితి జిల్లా అధ్యక్షులు చిట్టిబోయిన సుబ్బరాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం యాదవులకు ప్రత్యేక కార్పొరేషన్ మంజూరు చేసినా నయాపైసా నిధులు కేటాయించక పోవడంతో యాదవులు అభివృద్ధికి ఆమడదూరంలో నిలిచారన్నారు. బిసి నిత్యం అండగా ఉండి వారి సంక్షేమానికి పాటుపడిన ఏకైక పార్టీ తెలుగుదేశమేనన్నారు. ఆదరణ పథకం పేరుతో చేతివృత్తులను ఆదుకున్నట్లు గుర్తు చేశారు. తాము గెలిచిన వెంటనే ముందుగా యాదవుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే పుట్లంపల్లి యాదవులకు కేటాయించిన స్థలంలో ప్రభుత్వ సహకారంతో అన్ని వసతులు కల్పించి తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు గంగాధర్ యాదవ్, శ్రీనివాసమూర్తి యాదవ్, చిన్నమల్లయ్య, చలమయ్యాయాదవ్, వెంకటసుబ్బయ్య, శ్రీనివాసులు, రెడ్డెయ్య, పార్వతి, సుధాకరాదవ్, చిన్నసుబ్బయ్యయాదవ్, యాదవ కులసంఘీయులు పాల్గొన్నారు.

'బాబు' బయటికి రావాలని జలదీక్ష

ప్రజాశక్తి-కడప అర్బన్

టిడిపి అధినేత చంద్రబాబునాయుడు జైలు నుంచి బయటికి రావాలని టిడిపి నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి వి ఎస్ అమీర్ బాబు, సీనియర్ నాయకులు అలంకాన్‌పల్లి లక్ష్మిరెడ్డి, మన్మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం నగర శివారులోని వాటర్ గండి శివాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం పెన్నా నదిలో జల దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టు చేసి 50 రోజులు అయిందన్నారు. ఎటువంటి ఆధారాలు చూపకుండా తమ నాయకుని లోపల ఉంచడం చాలా దుర్మార్గం అన్నారు. కడిగిన ముత్యంవలే బయటకు వచ్చి ఆంధ్ర ప్రదేశ్ లోని ఐదు కోట్ల జనాభా కష్టాలు తీరుస్తారని చెప్పారు. ప్రజలకు డబ్బు ఎరచూపి రావాలని మళ్లీ అధికారంలోకి రావాలని జగన్‌మోహన్‌రెడ్డి చూస్తున్నారన్నారు. ప్రజలు జగన్‌ఁ ఈసారి పంగనామాలు పెట్టడం ఖాయమన్నారు. కార్యక్రమంలో కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, కడప నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, కడప నగర ఉపాధ్యక్షులు లింగాల శంకర్ రెడ్డి 38వ డివిజన్ ఇన్‌ఛార్జి ఆదిల్, జిల్లా, కడప నగర నాయకులు, డివిజన్ ఇన్‌ఛార్జులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పుష్పగిరి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న హైకోర్టు జడ్జి దంపతులు

పుష్పగిరిలో హైకోర్టు జడ్జి ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి -వల్లూరు

ఆధ్యాత్మిక జీవితంలో ఎంతో ఆనందంగా ఉంటుందని హైకోర్టు జడ్జి దుర్గాప్రసాదరావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జడ్జి దుర్గారావు, ఆయన సతీమణిని ఆలయ అర్చకులు అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతు వల్లూరు మండల కేంద్రంలోని దక్షిణ కాశి పుష్పగిరి ఎంతో పేరుగాంచిన క్షేత్రమని తెలిపారు. స్వామి వారిని దర్శించుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. దర్శనం అనంతరం ఆలయ విశిష్టతను జడ్జికి ఆలయ అర్చకులు వివరించారు పుష్పగిరిలో వెలకట్టలేని శిల్పకళా సంపద ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా జడ్జిలు, మండల అధికారులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికాన్ని అలవర్చుకోవాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని సబ్ జైలు దగ్గర ఉన్న మదరసా ఉస్మాన్ బిన్ అఫాన్ మైదానంలో ఉచిత మెగా వైద్య శిబిరం, విద్యార్థులకు బహుమతులు ప్రదాన కార్యక్రమాన్ని కడప ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ ముక్తార్ అహ్మద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పిపి మీడియా చైర్మన్ ఎన్.తులసి రెడ్డి, కర్నూలు మజలిసే ఉలమా ఆయిమ్మ ప్రెసిడెంట్ మౌలానా జుబేర్ అహ్మద్ ఖాన్ రషది, భీమవరం మక్కా ఇస్లామిక్ ట్రస్ట్ జనరల్ సెక్రటరీ మొహమ్మద్ సిద్ధిక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. నజీర్ అహ్మద్, అఫ్సర్ ఖాన్ ఫౌండేషన్ డైరెక్టర్ అఫ్సర్ ఖాన్ హాజరయ్యారు. అనంతరం విజేతలకు ప్రోత్సాహక బహుమతులను పంపిణీ చేశారు. వైద్య శిబిరం ప్రైమ్ హాస్పిటల్ వారి సహకారంతో పలువురు ప్రముఖ వైద్యులు పాల్గొని బీపీ, షుగర్, యూరిన్, రక్త పరీక్షలు చేశారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు జిల్లా ఫుట్‌బాల్ జట్టు ఎంపిక

ప్రజాశక్తి - కడప

రాష్ట్ర ఫుట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుంటూరులో నిర్వహించబోయే రాష్ట్ర మహిళ ఫుట్‌బాల్ పోటీలలో పాల్గొనే జిల్లా జట్టు ఎంపికలను ఈనెల 30న సాయంత్రం కడప ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించనున్నట్లు జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి మామిడి సుధీర్ తెలిపారు. ఎంపికల్లో పాల్గొనే వారి వయస్సు 15 సంవత్సరాలు దాటి ఉండాలన్నారు. ఎంపికల్లో పాల్గొనదలచిన ఆసక్తి గల క్రీడాకారులు తప్పనిసరిగా తమ వెంట ఆధార్ కార్డు, జన్మదిన ధ్రువీకరణ పత్రం తీసుకురావాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

ఉపాధ్యాయులను వేధించడం తగదు

ప్రజాశక్తి - కడప అర్బన్

బయోమెట్రిక్, ఫేషియల్ అటెండెన్స్ పేరుతో ఉపాధ్యాయులను వేధించడం తగదని, గ్రేస్ పీరియడ్ తీసేయడం సకాలంలో వేయలేదనే సాకుతో మెమోలు పంపించడం, భయభ్రాంతులకు గురి చేయడం, 9.30 లోపు విద్యార్థుల హాజరు తీసుకోవాలని చెప్పడం తగదని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్. శ్రావణ్ కుమార్ అన్నారు. ఆదివారం నాగార్జున మహిళా డిగ్రీ కళాశాలలో జిల్లా కార్యనిర్వాహక వర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిపిఎస్ విధానం, సిపిఎస్ విధానం కంటే అధ్వానమైందని పేర్కొన్నారు. ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని వర్తింపచేయాలని కోరారు. ప్రధాన కార్యదర్శి చెన్నయ్య మాట్లాడుతూ ప్రభుత్వం 11వ పిఆర్‌సి, కరువు బత్యం బకాయిలను ఇంతవరకు విడుదల చేయకపోవడం శోచనీయమని వెంటనే విడుదలకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షులు ఎస్. రామ్మోహన్‌రెడ్డి, జిల్లా పర్యటన కార్యకర్త జి.వి. సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రామాంజనేయ ప్రసాద్, రాష్ట్ర బాధ్యులు సుబ్బరాయుడు, ఎరుకల రెడ్డి, జిల్లా బాధ్యులు బాల నాయుడు, సుధాకర్ రెడ్డి, నారాయణరెడ్డి, శ్రీనివాసులు, చంద్రమోహన్ అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న జెవివి నాయకులు

'చెకుముకి' పోస్టర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి- పోరుమామిళ్ల టౌన్

జన విజ్ఞాన వేదిక నిర్వహించే చెకుముకి సైన్సు సంబరాలను జయ ప్రదం చేయాలని జిల్లా కార్యవర్గ సభ్యులు దాదాపీర్, ఖాసీమ్‌వల్లి, మండల ప్రధాన కార్యదర్శి గుడిమె గురయ్య పిలుపునిచ్చారు. ఆదివారం పోరుమామిళ్లలోని గ్రంథాలయంలో లైబ్రేరియన్ ఆఫ్రిది ఆధ్వర్యంలో చెకుముకి సైన్సు ప్రతిభా పరీక్షలపై పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జెవివి ఆధ్వర్యంలో పాఠశాల స్థాయిలో నవంబర్ 10న, మండల స్థాయిలో నవంబర్ 30న, జిల్లా స్థాయిలో డిసెంబర్ 17 న విద్యార్థులకు పరీక్షలునిర్వహిస్తామన్నారు. 8,9, 10వ తరగతుల విద్యార్థులు ఈ పరీక్షలలో పాల్గొంటారన్నారు. పోరుమామిళ్ల, కలసపాడు, కాశినాయన మండలాలలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరెస్పాండెంట్లు సహకరించి చెకుముకి సైన్సు పరీక్షలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఇబ్రహీం, గఫార్, పాఠకులు యస్విత, జశ్విత, మున్నా, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పతనానికి పరాకాష్ట

ప్రజాశక్తి - కడప అర్బన్

సమాజాన్ని చైతన్యం చేసే పాత్రికేయులపై భౌతిక దాడులు చేయడం జగన్ ప్రభుత్వ పతనానికి పరాకాష్ట అని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి హరి ప్రసాద్, తెలుగు సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు పేర్కొన్నారు. ఆదివారం హరి టవర్స్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం జిల్లా ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అనుచరులు పాత్రికేయుడు ఈశ్వర్ రాయల్ పై దాడులు చేయడం అమనవీయం తెలిపారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడం, దాడులు చేయడం నిత్యకృత్యమైందన్నారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్ హారన్ మోగించినందుకు కావలిలో వైసిపి రౌడీలు డ్రైవర్‌ను కిందికి లాగి కాలితో తొక్కి దాడిచేసారన్నారు ఆంధ్ర ప్రదేశ్ లో ప్రజలకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు కరవు అయ్యాయన్నారు. 2024 ప్రజలు జగన్ ప్రభుత్వాన్ని శాశ్వతంగా సాగనంపనున్నారని చెప్పారు. సమావేశంలో దండు సుబ్బారాయుడు, నాగరాజు, రవీంద్ర, అనిల్ పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న పుట్టా సుధాకర్ యాదవ్

వైసిపి పాలనలో ప్రజలకు ఇబ్బందులు

ప్రజాశక్తి - చాపాడు

రాష్ట్రంలో పెరిగిపోతున్న అరాచక పాలనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం మడూరు పంచాయతీలోని చెంచుపల్లె, చిన్నవరదాయపల్లె గ్రామాల్లో బాబుతో నేను కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెంచారని తెలిపారు. అన్యాయంగా కేసులు బనాయిస్తున్నారని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అన్యాయంగా జైల్లో పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి విజయం సాధిస్తుందని పుట్టా ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షుడు అన్నవరం సుధాకర్‌రెడ్డి, మిల్లు శ్రీను, టిడిపి మండల నాయకులు సుదర్శన్, నారపరెడ్డి, నారాయణరెడ్డి, కిరణ్‌కుమార్ రెడ్డి, లక్ష్మీ నారాయణరెడ్డి, వెంకట రమణారెడ్డి, క్రిష్ణారెడ్డి, రవింద్ర, లోకేశ్వర్‌రెడ్డి, మోహన్, సుధాకర్, సుబ్బారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

'కళ్లు తెరిపిద్దాం'లో టిడిపి నాయకులు

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ పిలుపుమేరకు ఆదివారం మండలంలోని అయ్యవారిపల్లెలో కళ్లు తెరిపిద్దాం కార్యక్రమాన్ని ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. కార్యక్రయంలో జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పి.మునిశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ జగనాసుర ఇకనైనా కళ్ళు తెరవాలని తెలిపారు. గ్రామ సర్పంచ్ రహంతుల్లా, టిడిపి కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ఖాదర్‌పల్లిలోని దర్గా

దర్గా మరమ్మతులకు నిధులు మంజూరు

చాపాడు : మండల పరిధిలోని ఖాదర్‌పల్లి గ్రామంలో శిథిలావస్థలకు చేరుకున్న దర్గాకు మరమ్మతుల నిమిత్తం మైనార్టీ నిధుల ద్వారా ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి రూ.4.90 లక్షలు మంజూరు చేయించారు. ఆ మేరకు శనివారం పంచాయతీరాజ్ ఎఇ ఈశ్వరయ్య మరమ్మతులు చేపట్టాల్సిన దర్గాను పరిశీలించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు జైనుల్లా, బోలోరో బాషా, స్థానికులు పాల్గొన్నారు.

జిల్లా హ్యాండ్ బాల్ జట్టుకు క్రీడాకారుల ఎంపిక

పజాశక్తి-పీలేరు

కెవిపల్లి మండలంలోని గ్యారంపల్లి గురుకుల జూనియర్ కళాశాలలో సమైక్య చిత్తూరు జిల్లా హ్యాండ్‌బాల్ జట్టుకు ఎంపిక పోటీలు జరిగాయి. ఆదివారం జరిగిన ఈ పోటీల్లో అవిభక్త చిత్తూరు జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలు పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో అండర్-19 విభాగంలో హ్యాండ్‌బాల్ జట్టుకు ఎంపికలు జరిగాయి. ఈ కార్యక్రమానికిట కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.చెన్నకేశవులు సభాధ్యక్షులుగా వ్యవహరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల వేదికగా జిల్లా స్థాయి జట్టుకు క్రీడాకారుల ఎంపిక పోటీలు జరగడం సంతోషకరమని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణించి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు బాలుర నుంచి ఒక జట్టు, బాలికల నుండి ఒక జట్టును ఎంపిక చేశారు. కర్నూలులో జరుగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాత చిత్తూరు జిల్లా జట్టు తరపున ఆడనున్నారు.

క్రైం కార్నర్

స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లు

మద్యం బాటిళ్లు పట్టివేత

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని వెదురూరు గ్రామంలో ఆదివారం అక్రమంగా మద్యం బాటళ్లు అమ్ముతున్న బొగ్గుల రెడ్డయ్యరెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. 10మద్యం బాటిళ్లను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మైనుద్దీన్ మాట్లాడుతూ బెల్టు షాపులు నిర్వహించడం చట్టరీత్యా నేరమన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎనిమిది మంది జూదరులు అరెస్టు

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లె పరిసర ప్రాంతంలో జూదం ఆడుతున్న ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు సిఐ చాంద్ బాషా తెలిపారు. ఆదివారం సమాచారం మేరకు సిఐ ఆధ్వర్యంలో ఎస్ఐ తిరుపాల్ నాయక్ ఎస్ఎన్ఆర్ కళ్యాణ మండపం సమీపంలో జూదం ఆడుతున్న స్థావరంపై దాడి చేశారు. ఎనిమిది మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.1.53 లక్ష స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. దాడిలో ఎస్ఐ తిరుపాల్ నాయక్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

నగదును చూపిస్తున్న సిఐ చాంద్‌బాషా

1 నుంచి డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- జిల్లా కార్యదర్శి శివకుమార్

ప్రజాశక్తి - కడప అర్బన్

నవంబర్ 1, 2, 3 తేదీలలో డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం జిల్లావ్యాప్తంగా యువతి యువకులందరూ జెండా ఆవిష్కరణలు, కేక్ కటింగ్ లు, సేవా కార్యక్రమాలు నిర్వహించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల.శివకుమార్ తెలిపారు.ఆదివారం స్థానిక పాత బస్టాండ్ జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1980 సంవత్సరం పంజాబ్ రాష్ట్రంలోని లుధియానా నగరంలో అందరికీ విద్యా, ఉపాధి కావాలంటూ ఏర్పాటైన డివైఎఫ్ఐ నేడు దేశంలోనే 2.10 కోట్ల సభ్యత్వంతో అతిపెద్ద యువజన సంఘంగా ఎదిగిందని తెలిపారు. యువతకు ఉపాధి కావాలంటూ అనేక పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించిన సంఘం డివైఎఫ్ఐ అన్నారు. తమ దేహం ముక్కలైనా ఈ దేశాన్ని ముక్కలు కానివ్వమంటూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడి అనేకమంది అమరులైన ఘనమైన చరిత్ర కలిగిన సంఘం డివైఎఫ్ఐ అని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్, చంద్రశేఖర్ ఆజాద్, అల్లూరి సీతారామరాజు, బిస్మిల్ ప్రసాద్ లాంటి గొప్ప త్యాగధనులు, ప్రముఖుల వారసత్వాన్ని, దేశభక్తిని యువతలో పెంపొందించడం కోసం వారి జయంతి, వర్ధంతుల సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉన్నామని చెప్పారు. రక్తదాన శిబిరాలు, ఉచిత ట్యూషన్ పాయింట్లు, కరాటే శిక్షణ కేంద్రాలు నిర్వహించడం, యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా సెమినార్లు, సభలు, సమావేశాలు, ఉద్యోగాల నోటిఫికేషన్ పై అవగాహన సదస్సులు నిర్వహించి సరైన మార్గంలో ప్రయాణించే విధంగా కృషి చేస్తుందని పేర్కొన్నారు. సమావేశంలో నగర అధ్యక్ష,కార్యదర్శులు షాకీర్, డి.ఎం.ఓబులేసు పాల్గొన్నారు.

రేపు మైదుకూరులో ప్రజా రక్షణభేరి

మాట్లాడుతున్న సిపిఎం కార్యదర్శి సత్యనారాయణ

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను ప్రజలకు వివరిస్తూ వారిని చైతన్యం చేయడానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం చేపట్టిన ప్రజారక్షణభేరి ఈనెల 31న మైదుకూరుకు చేరుకుంటుందని ఆ పార్టీ కార్యదర్శి సత్యనారాయణ తెలిపారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సిపిఎం మూడు చోట్ల నుంచి బస్సు యాత్రలు చేపట్టిందన్నారు. రాయలసీమలో కర్నూలు జిల్లాలో ప్రారంభమవుతుందన్నారు. మంగళవారం సాయంత్రం ఆరు గంటలకు మైదుకూరులోని రాయల్ సర్కిల్ వద్ద బహిరంగ సభను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కడప జిల్లా స్టీల్‌ప్లాంట్ పరిస్థితి దారుణంగా ఉందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేకహోదాలేదన్నారు. నేటి పాలకులు రాష్ట్ర విభజన హామీలు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. రాష్ట్రం విడిపోయే సందర్భంలో ఆరోజు బిజెపి ప్రతిపక్షంలో ఉండి రాష్ట్రానికి ప్రత్యేకహోదా అయిదేళ్లు కాదు పదేళ్లు ఇవ్వాలని పార్లమెంటులో మైకులు విరగ్గొట్టి గందరగోళం చేసిందన్నారు. ఈ రోజు రాష్టానికి అన్యాయం చేస్తోందన్నారు. దీన్ని చూస్తూ రాష్ట్రంలో ఉన్న వైసిపి ప్రభుత్వం మద్దతు తెలుపుతోందని తెలిపారు. ఓట్లు వేసి అధికారం కల్పిస్తే కడప జిల్లా స్టీల్ ప్లాంటును, ప్రత్యేకహోదాను మరిచిందన్నారు. మళ్లీ అధికారం కోసం ప్రజలను మభ్యపెడుతూ సామజిక సాధికార బస్సు యాత్ర పేరుతో ప్రజల దగ్గరకు వస్తున్నారని విమర్శించారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన పార్టీలను తరిమికొట్టాలని సిపిఎం బస్సు యాత్ర ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ఎం.రమేష్, శాఖ సభ్యులు గౌస్ పాల్గొన్నారు.

మైలవరం : అసమానతలులేని అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, లౌకిక రాజ్యాంగ పరిరక్షణ కోసం, సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజారక్షణ భేరి బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఆ పారీ మైలవరం మండల కార్యదర్శి కొండయ్య కోరారు. ఈ సందర్భంగా నిర్వహించే బహిరంగ సభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బహిరంగ సభలకు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ శాసనసభ్యులు, ఎంఎ గఫూర్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, ప్రభాకర్‌రెడ్డి, రాంభూపాల్ హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఓబులేసు, దాసు, సంజీవ రాయుడు పాల్గొన్నారు.

వైసిపి విజయాన్ని ఆపలేరు..!

చంద్రబాబుకు సిఎం కుర్చీ ఇక కలే.. సుధీర్‌రెడ్డి విజయం తథ్యం : విష్ణువర్ధన్‌రెడ్డి

అభివృద్ధికి నిధులు కేటాయించాలని సిఎంను కోరుతున్న విష్ణువర్ధన్‌రెడ్డి (ఫైల్‌ఫొటో)

ప్రజాశక్తి - జమ్మలమడుగు

ప్రతిపక్షనేత చంద్రబాబుకు, టిడిపి నాయకులకు ప్రతి ఘడియ ముఖ్యమంత్రి కుర్చీ కనిపిస్తోందని, కానీ అది కలగానే మిగిలి పోతుందని వైసిపి మైలవరం మండలం ఇన్‌ఛార్జి దొడియం విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. తెలుగు ప్రజలు 2024లో అధికారం అప్పగిస్తారని భ్రమలో టిడిపి నాయకులు భ్రమలో ఉన్నారని ఎద్దేవా చేశారు. విష్ణువర్ధన్‌రెడ్డి 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ 2014 అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి చంద్రబాబు నాయుడు ముఠా దుష్ప్రచారం ఫలితంగా వైసిపి కేవలం 1.68 శాతం ఓట్ల తేడాతో అధికారానికి దూరమైందని గుర్తు చేశారు. వైసిపి మ్యానిఫెస్టోలోని హామీలన్నీ మూడేళ్లలోనే నెరవేర్చి ప్రజల హృదయాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోయారని చెప్పారు. తెలుగుదేశం 2019 అసెంబ్లీ ఎన్నికల్లో 10శాతం ఓట్ల తేడాతో వైసిపి చేతిలో ఘోరంగా పరాజయం పాలైందన్నారు. కేవలం 23 అసెంబ్లీ సీట్లతో కుదేలైందని వివరించారు. 2024 ఎన్నికల్లో టిడిపి, జనసేన కలిసి పోటీ చేసినా ప్రజలు ఆదరించే పరిస్థితిలో లేరన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 175 స్థానాల్లో వైసిపి అభ్యర్థులను గెలిపించాలనే లక్ష్యం పెట్టుకుని ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు.

2024 ఎన్ని కల్లో జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి విజయాన్ని తెలుగుదేశం, జనసేన, బిజెపి అభ్యర్థులు ఆపలేరన్నారు. 2019లో ఎవరి అంచనాలకు అందని విధంగా అత్యధిక భారీ మెజార్టీతో ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి విజయం సాధించారన్నారు. 2024 ఎన్నికల్లో సైతం ప్రతిపక్ష పార్టీల అంచనాలకు అందని విధంగా జమ్మలమడుగు సుధీర్‌రెడ్డి విజయం ఉంటుందని జోష్యం చెప్పారు. గతానికి భిన్నంగా జమ్మలమడుగు రాజకీయాల్లో వినూత్న మార్పులు తెచ్చిన వ్యక్తిగా ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి నిలిచారన్నారు. ప్రతి కార్యకర్తను, ప్రతి నాయకుడిని ఆప్యాయంగా పలకరిస్తూ వారికి వచ్చిన కష్టాన్ని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకు సాగడం ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి శైలికి నిదర్శనమన్నారు. ప్రతిరోజు నియోజకవర్గంలోని ఆరు మండలాల నాయకులను పలకరిస్తూ, వారి కష్ట సుఖాలను తెలుసుకుంటున్నారని తెలిపారు. అధికారులతో చర్చించి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ సుధీర్‌రెడ్డి ముందుకు సాగుతున్నారని ప్రశంసించారు. సామాన్య ప్రజలు సైతం ఎమ్మెల్యేకు వచ్చి తమ కష్టాలను చెప్పుకుంటూ, వాటిని పరిష్కరించుకుంటున్నారని తెలిపారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులకు తానున్నానని భరోసా కల్పించారన్నారు. 2024 ఎన్నికల్లో సైతం జిల్లాలో అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి ఘనవిజయం సాధిస్తారని విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు.

గ్రామాల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి (ఫైల్‌ఫొటో)

దళిత యువకుడిపై దాడి అమానుషం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

దళిత యువకుడు బెనర్జీపై టిడిపి నాయకులు కత్తులతో దాడి చేయడం అమానుషమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

స్థానిక ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఓవైపు సమాజంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు వైసిపి ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తూ ఉంటే.. టిడిపి నాయకులు వారిని కించపరిచేలా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. మాట వినకుంటే మచ్చుకత్తితో దళిత యువకుడిపై దాడి చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. టిడిపి ఇన్‌ఛార్జి ప్రవీణ్ తన అనుచరులు భరత్ కుమార్‌రెడ్డి, రాముతో కవ్వింపు చర్యలకు పాల్పడ్డారన్నారు. శనివారం బెనర్జీ వైసిపి నిర్వహిస్తున్న సామాజిక సాధికార బస్సుయాత్ర పనుల్లో భాగంగా వెళుతుంటే శివాలయం రోడ్డు నుండి వెంబడించి గాంధీ రోడ్ మీద దాడి చేశారన్నారు. మావతావాదిగా ఈ దాడిని ఖండిస్తున్నానని, రౌడీయిజాన్ని తాను ఏనాడూ ప్రోత్సహించనని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. వీరిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, ప్రారంభ దశలోనే కఠినంగా వ్యవహరించాలని ఎస్పిని కోరారు. చట్ట పరంగా తాను వెళ్తానని, పోలీసులు వేగవంతంగా వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పందిటి సరోజ, కౌన్సిలర్ సత్యం, జడ్పీ వైస్ చైర్మన్ జేస్టాది శారద, మాల మహానాడు నేషనల్ ప్రెసిడెంట్ గోస మనోహర్, నాయకులు పాల్గొన్నారు.

దాడి కేసులో ముగ్గురిపై కేసు నమోదు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

వైసిపి అనుచరుడు బెనర్జీపై కొడవలితో దాడి చేసిన కేసులో ప్రత్యక్ష సాక్షి వెంకట్రామిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు టిడిపి వర్గీయులు భరత్‌కుమార్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి అలియాస్ రాము, దాడిని ప్రోత్సహించిన టిడిపి ప్రొద్దుటూరు ఇన్ ఛార్జి ప్రవీణ్ కుమార్‌రెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ప్రొద్దుటూరు ఇన్‌ఛార్జి డిఎస్‌పి నాగరాజు తెలిపారు.

మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి డిఎస్‌పి నాగరాజు

ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. బెనర్జీ సామాజిక సాధికార బస్సు యాత్ర పనుల్లో తిరుగుతుండగా ప్రతిపక్ష పార్టీలో ఉన్న టిడిపి ఇన్‌ఛార్జి ఉక్కు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అనుచరులు తెలుగు యువత ప్రొద్దుటూరు అధ్యక్షుడు భరత్‌కుమార్ రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి పాత కక్షలు మనసులో పెట్టుకుని అమానుషంగా దాడి చేశారన్నారు. దాడి చేసే క్రమంలో టెంకాయలు బండి దగ్గర ఉన్న కత్తి తీసుకొని విచక్షణా రహి తంగా దాడి చేశారన్నారు. గాయపడిన బెనర్జీని వెంటనే దగ్గరలో ఉన్న కెవిఆర్ హాస్పిటల్‌కు తరలించారన్నారు. ప్రత్యక్ష సాక్షి వెంకటరామిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసు కూడా నమోదు చేశామన్నారు. ఈ దాడి సంఘటనపై పూర్తిస్థాయిలో విచారించి వివరాలు వెల్లడిస్తామని డిఎస్‌పి తెలిపారు.

'ఉక్కు' కోసం 8న విద్యా సంస్థల బంద్

ప్రజాశక్తి - కడప అర్బన్

కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు, విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణకై నవంబర్ 8న విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నట్లు ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి తెలిపారు. ఆదివారం నగరంలోని ఎస్‌టియు భవన్‌లో ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థి, యువజన సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి.వలరాజు అధ్యక్షతన వహించారు. సమావేశానికి పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. అంకన్న, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్. రాజేంద్ర ప్రసాద్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వి.శివ కుమార్, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు మామిళ్ళ బాబు, ఆర్ఎస్ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి ఓ. నాగేంద్ర, పి ఎస్ యు జిల్లా కార్యదర్శి నాగేంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం చేపట్టాలని దశాబ్దం పైగా జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు జరుగుతున్న, కేంద్ర ప్రభుత్వాలు మాత్రం శిలాఫలకాలకే పరిమితం అయ్యాయన్నారు. బ్రాహ్మణి ఉక్కు పరిశ్రమ పేరుతో భారీ పరిశ్రమకు శంకస్థాపన చేసిన ప్రభుత్వం, తరువాత వచ్చిన ప్రభుత్వాలు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని శంకుస్థానలు, నిర్మాణం పూర్తి చేస్తామని హామీలు మాత్రం ఇస్తూ వస్తున్నాయని చెప్పారు. చివరికి తక్కువ సామర్థ్యం తో పరిశ్రమను పూర్తి చేసేందుకు ఇప్పటి ప్రభుత్వం శంకస్తాపన రూ.8800 కోట్లతో చేసిన తొలి విడుదల రూ.3300 కోట్ల పెట్టుబడి పెట్టి ఏటా 10లక్షల టన్నులతో చేసిందన్నారు. సీమలో డిగ్రీలు, ఇంజినీరింగ్, ఎంబిఎ, ఎంసిఎ చదువుకున్న యువత బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్ కు వలస వెళుతున్నారని చెప్పారు. ఇక్కడ నిర్మాణ దశలో ఆగిపోయిన గతంలోని భారీ పరిశ్రమలు పూర్తతే ఇక్కడ అభివృద్ధి శరవేగంగా జగుతుందని చెప్పారు. చదు వుకున్న విద్యార్థులకు ఇక్కడే వేలాది మందికి ఉపాధి దొరుకుతుందని తెలిపారు. అందుకోసం విద్యార్థులు, యువకులు కలిసి నవంబర్ 8 న జరిగే బంద్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చరు. అభివృద్ధి కాంక్షించే మేధావులంతా తరలి రావాలని కోరారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సునీల్, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి శివశంకర్, పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, వరప్రసాద్

పనులు త్వరగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పట్టణ పరిధిలోని ఎర్రగుడిపల్లిలో జరుగుతున్న డ్రయినేజీ పనులను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ వైసిపి ఇన్‌ఛార్జి వైయస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ అన్నారు. ఆదివారం డ్రయినేజీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. కార్యక్రమం మున్సిపల్ డిఇ సురేంద్ర, కౌన్సిలర్ పురుషోత్తమ్ డేనియల్, కో-ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి పాల్గొన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శనలు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

స్థానిక శిల్పారామంలో ఆదివారం నిర్వహించిన చిన్నారుల నృత్య ప్రదర్శనలు అందరినీ అలరించాయి. వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఏర్పాటు చేశారు. శ్రీ బాలాజీ, బాలాజీ ఈవెంట్స్, డేకార్స్ మరియు బృందావన్ ఫంక్షన్ హాల్ వారి సౌజన్యంతో నాట్యాచార్యుని మానస అధ్వర్యంలో మానస నృత్య కళా కేంద్రం ధర్మవరం చిన్నారులచే ఏర్పాటు చేశారు. క్లాసికల్, జానపద నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీబాలాజీ, పరిపాలనా అధికారి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆహ్లాదకర వాతావరణంలో మూతపడిన వీరభద్రాపురం పాఠశాల

నిరుపయోగంగా పాఠశాల భవనం

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని వీరభద్రపురం ప్రభుత్వ పాఠశాల నిరుపయోగంగా మారింది. మూడు సంవత్సరాల క్రితం పాఠశాలలో విద్యార్థులు లేరనే కారణంతో మూసివేశారు. అప్పటినుండి భవనాలు నిరుపయోగంగా మారాయి. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సచి వాలయాలను ఏర్పాటు చేసి నూతన భవనాలను నిర్మిస్తోంది. సచివాలయం, ఆర్బికే, హెల్త్ క్లినిక్ భవనాలను రూ.85 లక్షలు వెచ్చిస్తోంది. అధికారులు ముందుచూపుతో ఇలా నిరుపయోగంగా మారిన భవనాలను ప్రభుత్వ అవసరాలకు విని యోగించుకుంటే ప్రభుత్వ సొమ్ము వృథా కాదని పలువురు సూచిస్తున్నారు. వీరభద్రపురంలో మూతపడిన పాఠశాల ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ అవసరాలకు వినియోగిస్తే ఉపయోగకరంగా ఉంటుంది.

గండి పడటంతో వృథాగా పోతున్న నీరు

గండిని పూడ్చివేసిన వైసిపి నాయకులు

హంద్రీ-నీవా కాలువకు గండి

-మరమ్మతులు చేపట్టిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట నగర పంచాయతీ పరిధిలోని శెట్టిపల్లి వద్ద హంద్రీ-నీవా కాలువ గండిపడడంతో నీరంతా ఆలేటిపల్లి ఏరు మీదుగా నీళ్ల రంగసముద్రం చెరువుకి వెళ్తున్నాయి.సరైన వర్షపాతం లేక చెరువుల ఎండిపోతున్న సమయంలో చెరువులు నింపాలని ఉద్దేశంతో హంద్రీ-నీవా కాలువ కుండా ఒక్కొక్క చెరువు నీరు నింపాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నీరు వదిలింది.అయితే హంద్రీ-నీవా కాలువకు గండిపడి నీరంతా వృధాగా పోతుండగా,ఇది గమనించిన స్థానిక వైసిపి నాయకులు నీరు వృధా కాకుండా పెద్దతిప్పసముద్రం వద్ద ఉన్న నీటి సప్లై కేంద్రంలో నీరును ఆపివేశారు.మరమ్మతులు అనంతరం గండిపడ్డ చోట మరమ్మత్తులు చేయించి,తిరిగి నీరు వచ్చేలా చేసి కాండ్లకుంట చెరువుకు నీరు నింపుతామని తెలిపారు.

ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా హరినాథ్

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

నియామక పత్రాన్ని అందుకుంటున్న హరినాథ్

ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభ కార్యదర్శిగా చలపాటి హరినాథ్‌ను ఎన్నుకున్నారు. ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభ గౌరవ అధ్యక్షులు టి.జి. వెంకటేష్ కర్నూలులో ఈ నియామక ఉత్తర్వులు హరినాథ్ కు అందించారు. ఈ సందర్భంగా హరినాథ్ మాట్లాడుతూ రాష్ట్ర కార్యదర్శిగా ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ పదవి తనకు అప్పగించిన గౌరవ అధ్యక్షులు టిజి వెంకటేష్‌కు, ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్న రామసత్యనారాయణ, మాజీ అధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లు తెలిపారు.

బిఎస్‌పి బలోపేతానికి కృషి

-తాళ్లపాక సుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి-పుల్లంపేట

బిఎస్‌పి బలోపేతానికి ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీనాయకులు బలోపేతం చేసి రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని రైల్వేకోడూరు బిఎస్‌పి ఇన్‌ఛార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాళ్లపాక సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఆదివారం జిల్లాస్థాయి బిఎస్‌పి కార్యవర్గ సమావేశంలో పాల్గొనడం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పార్టీని మరింత బలోపేతం చేసే విధంగా కార్యకర్తలు, నాయకులు అందరూ ప్రజల మధ్యనే ఉండి పార్టీని ముందుకు తీసుకురావాలని తెలిపారు. కార్యకర్తలకు పార్టీ ఎప్పు డు ముందుంటుందని, కార్యకర్తలకు ఎటువంటి సమస్యలు ఎదురైనా తమ దృష్టికి తీసుకుని వస్తే కార్యవర్గ సమావేశంలో చర్చించి సమస్యను పరిష్కరి స్తామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య అధ్యక్షులు పరంజ్యోతి, నాయ కులు మస్తానయ్య, పోలేపల్లి హేమంత్‌కుమార్, తాళ్లపాక నరసింహులు పాల్గొన్నారు.

తాళ్లపాక సుబ్రహ్మణ్యంను సన్మానిస్తున్న బిఎస్‌పి నాయకులు